# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 27 మే, 2025 | పేజీలు : 08


## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు :కలెక్టర్ సత్య శారద




2లో

# వైభవంగా సరస్వతీ పుష్కర మహోత్సవాలు

- పుష్కరాల విజయవంతం పట్ల హర్షం
- అధికార యంత్రాంగంపై ప్రశంసల వర్షం
- సరస్వతీ పుష్కరాలకు ప్రాతినిధ్యం వహించడం ఆనందంగా ఉంది
- రూ.40 కోట్లతో భక్తులకు ఏర్పాట్లు
- పుష్కరాల ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన కాళేశ్వరంలో గత 12 రోజులుగా నిర్వహించిన సరస్వతి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించామని పుష్కరాల విజయవంతంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభినందించారు. సరస్వతి పుష్కర ఘాట్ ఘాట్ వద్ద సోమవారం సాయంత్రం రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సరస్వతీ పుష్కరాలు ప్రారంభమైన 12 రోజుల నుండి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కీలక పాత్ర పోతషించిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.భగవంతుడు పుష్కరాలను నిర్వహించే అవకాశం కల్పించాడని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.40 కోట్లతో పుష్కరాల భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సరస్వతీ పుష్కరాలకు తాను ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ నెల 15 నుండి 26 వరకు జరిగిన పుష్కరాలు ... ప్రాంత



తరువాయి 2లో




2లో

## ప్రజాసమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు



**ప్రజాపక్షం/ ములుగు ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పకబ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జూన్ 2 కలెక్టరేట్ ఆవరణంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా అయా శాఖలు సమన్వయంతో పని చేయానలి సూచించారు. వివిధ వర్గాల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి భాగంగా సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, 49 వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ లో, గణేష్ నగర్ లో,63 వ డివిజన్ ఈద్గా రోడ్డు, జూబ్లీ మార్కెట్ లో రూ.1.70 కోట్లతో అంతర్గత రోడ్డు నిర్మాణాలు,సైడ్ డ్రైన్, కల్వర్టు నిర్మాణ పనులను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యతో కలిసి శంకుస్థాపనలు చేశారు.స్థానిక కాలనీలలో పర్యటించి పరిస్థితులని పరిశీలించారు. నిర్ణీత సమయంలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి డివిజన్ అభివృద్ధికి నాడు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్నానని, ప్రజల సహకారంతో రానున్న రోజుల్లో స్థానిక నాయకుల పర్యవేక్షణలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.



## భూ భారతిలో సర్వేయర్ల పాత్ర కీలకం

### 50 రోజుల పాటు సర్వేయర్లకు శిక్షణ

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** భూ భారతిలో సర్వేయర్ల పాత్ర కీలకమని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్ అన్నారు. సోమవారం జనగామలోని యశ్వంతాపూర్ వద్ద గల క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణను అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ప్రారంభించి మాట్లాడారు. భూ సంబందిత సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పొందేందుకు ఐటిఐ, సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన 225 మంది నిరుద్యోగులు ధరఖాస్తు చేసుకోగా వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారున. అనుభవజ్ఞులైన వారికి మాత్రమే శిక్షణ ఇవ్వనున్నామని, ఈ శిక్షణ 50రోజుల పాటు ఉంటుందన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. ఈ శిక్షణ పూర్తి చేసిన వారికి పరీక్ష నిర్వయించి అందులో ఉత్తీర్ణులైన వారికి ధ్రువీకరణ పత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి మన్యం కొండంతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రజాసమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, జనగామ నియోజకవర్గ మొదటి ఎమ్మెల్యే, గంగసాని (గొబ్బెట) గోపాల్‌రెడ్డి స్మారక స్థూపం మండలంలోని గోపాల్‌నగర్ గ్రామచౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్మాణం చేయడం జరిగింది. ఈ స్థూపాన్ని ఆవిష్కరించడానికి ముఖ్య అతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జగ్గుల జాన్ వెస్లీ హాజరై గంగసాని గోపాల్‌రెడ్డి స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం గోపాల్ నగర్ చౌరస్తా నుండి బచ్చన్నపేట చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ సెంటర్ వద్ద ఆదివారం రాత్రి బహిరంగ సభ ఏర్పాటుచేయడం జరిగింది. ఈ బహిరంగ సభకు గోపాల్ నగర్ శాఖ కార్యదర్శి పర్వతం నరసింహు లు అధ్యక్షత వహించగా జాన్‌వెస్లీ హాజరై మాట్లాడుతూ నాడు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో గబ్బెట గోపాల్‌రెడ్డి కీలక భూమిక పోషించి ఎర్రజెండా నాయకత్వంలో తెలంగాణ ప్రాంతంలో భూస్వాముల భూములు గుంజి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, నాయకులు రాజు, అహల్య, శేఖర్, విజేందర్, ప్రకాశ్, వెంకటేష్, ష బానా, రాజు, రవీందర్ రెడ్డి, రాజు, రాములు, బలరాము లు, , పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో పలు రైళ్ళు హాల్టింగ్ ఇవ్వాలి

### బిజెపి రాష్ట కౌన్సిల్ సభ్యుడు శ్యాంసుందర్ శర్మ

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్‌లో పలు రైళ్ళకు హాల్టింగ్ ఇవ్వాల్సిందిగా, 4వ ఫ్లాట్‌ఫాం మరింత పొడవుగా నిర్మించి అభివృద్ధి చేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు క్యాచ్యువల్ శ్యాంసుందర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురలి సౌత్ సెంట్రల్ రైల్వే ట్రాక్ మెయింటనర్‌కు వినతిపత్రం సమర్పించారు. మానుకోట రైల్వేస్టేషన్ పనులు పరిశీలించేందుకు విచ్చేసిన ఆయనతో ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మహబూబాబాద్ ప్రాంతం నుండి అనేక మంది వ్యాపార, వాణిజ్యాల కోసం వివిధ రాష్ట్రాలకు ఎక్కువగా వెళుతూ ఉంటారని అలాంటి పరిస్తితుల్లో మహబూబాబాద్ రైల్వేస్టేషన్ నుండి వెళ్ళాలంటే సరైన రైలు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు వివరించారు. మహబూబాబాద్ మీదుగా వెళ్ళే జైపూర్ ఎక్స్‌ప్రెస్, ఏపి ఎక్స్‌ప్రెస్, వందేభారత్ ఎక్స్‌ప్రెస్, ఎల్‌టిటి ఎక్స్‌ప్రెస్, కోయంబత్తూరు ఎక్స్‌ప్రెస్ తదితర అన్ని సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లకు మహబూబాబాద్‌లో హాల్టింగ్ ఇవ్వాలని వారు కోరారు.

# వైభవంగా సరస్వతీ పుష్కర మహోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన పుష్కరాలకు ఈ ప్రాంత ప్రజలు ఆశీస్సులు అందించారని అభినందించారు. ఎన్నికల నిబంధనలతో ఏర్పాట్లు పనులు చేపట్టేందుకు కొద్దిగా ఇబ్బంది కలిగినా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం తక్కువ సమయంలో ముఖ్యమంత్రి ఆలోచన మేరకు చేసిన పుష్కరాలు దిగ్విజయంగా విజయవంతం చేసినట్లు తెలిపారు. పుష్కరాలలో అడపా, దడపా కురిసిన వర్షాల వల్ల కొంత మేర అంతరాయం ఏర్పడినా భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. గోదావరి, ప్రాణహిత, అంతరవాహిని సరస్వతి సంగమంలో మొట్ట మొదటి సారిగా పుష్కరాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, సరస్వతి ఘాట్ వద్ద సరస్వతి మాతా 17 అడుగులు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని ఈ సందర్భంగా దుద్దిళ్ళ తెలిపారు. సరస్వతీ పుష్కరాలలో సుమారు 30 లక్షల మంది భక్తులు పుణ్య స్నానాలు చేశారని,ఈ ప్రాంతానికి అన్ని లక్షల మంది ఎన్నడూ రాలేదని అన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పుష్కర భక్తులకు మంచినీరు,అన్నదానం చేసారని అభినందించారు.క్షేత్రంలో 2027లో జరిగే గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా జరుపుతామని అన్నారు. తెలంగాణలో ఎన్నడూ ఇలాంటి కార్యక్రమాలు జరగలేదని తెలిపారు.కాశీ పండితుల ఆధ్వర్యంలో ప్రతి రోజు సరస్వతి నవరత్న మాలా కార్యక్రమం వైభవంగా నిర్వహించారని తెలిపారు.సరస్వతీ పుష్కరాలకు మీడియా ప్రచారం కల్పించడంతో లక్షలాది మంది భక్తులు పుష్కర స్నానాలకు తరలివచ్చారని, టివి ఛానళ్ల ద్వారా పుష్కర వైభవాన్ని వీక్షించే అవకాశం కల్పించారని అభినందించారు. అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయడం పట్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు.పుష్కరాలలో బ్రాహ్మణోత్తములు ప్రతి రోజు వేద మంత్రాలు వల్లించారని అభినందించారు. సరస్వతీ పుష్కర స్నానాలు సంవత్సరం పాటు చేసేందుకు అవకాశం ఉందని, రాలేని భక్తులు సంవత్సర కాలంలో ఏ రోజైనా పుష్కర స్నానాలు ఆచరించవచ్చని దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ... సరస్వతి పుష్కరాల నిర్వహణ కోసం అహర్నిశలు కృషిచేసిన అధికారులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చాలా తక్కువ సమయంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ప్రత్యేక చొరవతో ముందస్తు ప్రణాళికల ద్వారా అధికారులకు సూచనలు జారీ చేస్తూ సలహాలు తీసుకుంటూ అందుకు అనుగుణంగా సరస్వతి పుష్కరాలు విజయవంతానికి కృషి చేశారని అభినందించారు.రానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వత సదుపాయాలు కల్పిస్తామని,పుష్కరాల ముగింపు సందర్భంగా చిరుజల్లులు కురవడంతో ఆ దేవతల అనుగ్రహం అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. కాళేశ్వరం క్షేత్రం చిన్న గ్రామమని ఇంత గ్రామంలో ఇంత గొప్ప మహాసరస్వతీ పుష్కరాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. 5 నెలల ముందు నుండి ప్రణాళికలు సిద్ధం చేశామని అందుకు అనుగుణంగా ప్రభుత్వం రూ.40 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని, వాటి ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన చేశామని అన్నారు. పుష్కరాల నిర్వహణకు సహకరించిన స్థానిక ప్రజలకు, అధికారులకు క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సరస్వతి పుష్కరాలు మొదటి 12 రోజులు ఆది ఆరంభమని, సంవత్సర కాలం పొడవున ఈ సరస్వతీ పుష్కరాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ నాగఫణి శర్మ, ఆర్అండ్బి ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మదన్ మోహన్,మక్కన్ సింగ్, ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు, ఎస్పీ కిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు. అనంతరం పుష్కర ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అన్న దానం చేయడం సంతృప్తి నిచ్చింది



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాలకు వెళ్లే భక్తులకు దాతల సహకారంతో కమలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద వరుసగా పన్నెండు రోజుల పాటు ఉచిత అన్నదానం చేయడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మధ్యాహ్నం కమలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన శిబిరం వద్ద ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మీడియాతో మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి కాళేశ్వరం పుష్కరాలకు వచ్చి వెళ్లే భక్తులకు పన్నెండు రోజులు అన్నదానం విజయవంతం అయిందని అన్నారు.ఈ అన్నదానం చేయడం జీవితంలో సంతృప్తి ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిప్పాల రాజేందర్, చల్లూరి మధు, తోట సంతోష్, ఆకుల మహేందర్, మాజీ కౌన్సిలర్లు ముంజాల రవీందర్ గౌడ్, సిరుప అనిల్, దాట్ల శ్రీనివాస్, నాయకులు తోట రంజిత్, రజినీకాంత్, మహేందర్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

**ప్రజాపక్షం /వరంగల్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అత్యంత వైభవంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ ఏర్పాటు, ఇందిరమ్మ ఇల్లు , ట్రాన్స్పోర్ట్ , ఆర్ అండ్ బి, ఫారెస్ట్, తదితర శాఖలు శకటాలు తయారు చేయవలసిందిగా సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు.ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్ వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లలో కమిటీ ఇష్టారాజ్యం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :**వెంకటాపూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలు ఉండకుండా ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఉండాలని ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో ఇళ్లు స్థలం లేనివారికి నిరుపేద కుటుంబాలను అధికారుల ద్వారా గుర్తించి వారికి ఇచ్చే విధంగా తెలంగాణ ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అప్పటి నుండి ప్రతి గ్రామానికి అధికారులు పరిశీలన చేసినప్పటికి ఇందులో ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీలు నచ్చిన వారికే ఇళ్లు ఇప్పిస్తానని వారి వద్ద నుండి డబ్బులు ఆశించినట్లు సమాచారం అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పేదవారికి డబుల్ బెడ్రూం ఇచ్చింది ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లలో డబుల్‌బెడ్రూం వచ్చిన వారి పేర్లు వచ్చినట్లు సమాచారం ఇందిరమ్మ కమిటీ ఇస్తే రాజ్యంగా వ్యవహరిస్తుందని నిరుపేద కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలోనైనా నిరరుపేదలను గుర్తించి డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలను గుర్తించి ఇస్తుందనుకున్నారు. కానీ ఇందిరమ్మ కమిటీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఇష్టం వచ్చిన వారి పేర్లు లిస్టులో వచ్చేటట్లు చేశారని సమాచారం అధికారులు మాత్రం నిమ్మకు నీరేత్తనట్లు ఉన్నట్లు తెలుస్తుంది. మండలంలో నిరుపేదల కుటుంబాలకు ఇప్పటి వరకు కూడా ఎలాంటి లబ్ధి జరుగుతుందని నిరుపేద కుటుంబాలు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అధికారులు నిరుపేద కుటుంబాలను గుర్తించి పూర్తి సర్వే చేసి ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేటట్లు చేయాలని నిరుపేద కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణిపై ప్రత్యేక దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:**ప్రజావాణిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేష్‌కుమార్‌లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేష్‌కుమార్ మాట్లాడుతూ రాజీవ్ యువ కిరణాలు, ఇందిరమ్మ ఇళ్ల సర్వేలు పూర్తి చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల్లోని ఉప కులాల వారు ధరఖాస్తు చేసుకున్నారన్నారు. పారదర్శకంగా యువ వికాసం యూనిట్ల అర్హుల ఎంపిక ప్రక్రియ నిర్ణీత గడువులోగా నిశితంగా పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలన్నారు. అధికారులు సమిష్టిగా పనిచేసి అర్హులందరికి పథకం అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ నిఇయమ నిబంధనలను అనుసరిస్తూ నిరుపేదలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరగాలని, పేదలకు మాత్రమే పథకం అందే విధంగా కృషి చేయాలని సూచించారు. కాగా జనగామ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన గణపురం మౌనిక తన ఇంటి పకకన సర్వీర్ రోడ్డు కోసం వదిలిన ప్రభుత్వా స్థలాన్ని కొందరు కబ్జా చేశారని, 28/1నంబర్‌తో ఓ మరణించిన మహిళ పేరతో నకిలీ పట్టా సృష్టించారని, అంతటితో ఆగకుండా తన ఇంటిని కూడా కబ్బా చేయాలని చూస్తున్నారని వారి స్థలం అనిఇ చెప్తూ ఇళ్లు వదిలిపోవాలనిఇ బెదిరిస్తున్నారన్నారు. వీరి నుండి రక్షణ కల్పించాలని కోరారు. బచ్చన్నపేట మండలం సాల్వాపూర్ గ్రామానికి చెందిన జయంతి, అంజలి, అనిత, కమలమ్మ, నవనీత, లక్ష్మి, కవితలు గృహ నిర్మాణ శబూఖకు సంబంధించి తన గ్రామం పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక కాగా ఇందులో తమకు ఇళ్లు మంజూరు కాగా కొందరు బీస్మెంట్ స్థాయి వరకు కట్టుకన్నారని, వారికి ఇప్పటికి లోకేషన్ రావడం లేదని ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. కొడకండ్ల మండలం నీలిబండ తండాకు చెందిన గుగులోతు భీకి తన 6 ఎకరాల 24 గుంటల భూమిని తన పెద్ద కుమారుడు అక్రమంగా పట్టా చేయించుకొని, ఇబ్బందులు పెడుతున్నాడని ఆ భూమి మొత్తం రద్దు చేసి తన పేరు మీదకు పట్టా చేయాలని కోరారు. బచ్చన్నపేట గ్రామానికి చెందిన బంజరు మల్లయ్య తన ఒక ఎకరం 26 గుంటల భూమి అలాగే 18 గుంటల భూమి నిషేధిత జాబితాలో పడిందని, ఆ జాబితా నుండి తొలగించి తన కుమారుల పేరు మీద గిఫ్ట్ రిజిస్టేషన్ చేసుకొనుటకు అనుమతి ఇవ్వాలని కోరారు. జనగామ మండలం పసరమండ్ల గ్రామానికి చెందిన రమ గత 40 ఏళ్లుగా సొంత గ్రామంలో నివాసం ఉంటున్నానని, తనకు 80 గజాల స్థలం ఉన్నందున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రజావాణిలో ప్రత్యేక ఉప కలెక్టర్ సుహాసిని, హనుమాన్ నాయక్, డీఆర్‌డిఓ వసంత, డిపిఓ స్వరూప, డీఏఓ రామారావునాయక్, గృహ నిర్మాణ శాఖ అధికారి మాతృనాయక్ పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్యాలను పెంచేందుకే శిక్షణా శిబిరాలు

### మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య

**ప్రజాపక్షం/ఖాటారం:** క్రీడా నైపుణ్యాలను పెంచేందుకే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. సోమవారం కాటారం గిరిజన సంక్షేమ పాఠశాలలో నెల రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అథ్లెటిక్ శిబిరంలో శిక్షణ పొందుతున్న సబ్ జూనియర్ అథ్లెటిక్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మాజీ ఉప సర్పంచ్ నాయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో పులిహోర, వాటర్ బాటిళ్లు,పండ్లు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ క్రీడాకారుడు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని అన్నారు,క్రీడలతో శారీరక,మనసిక,దేహదారుఢ్యంతో పాటు ఆరోగ్యం కలుగుతుందని సమాజంలో ఉన్నత వ్యక్తిగా ఎదగడానికి క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో గంట దేవదాసు, రాజయ్య, పున్నమి రమేష్,మద్ది సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

**ప్రజాపక్షం/నిజాంపేట్:**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపూర్ నందు పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాఠశాల కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్ అర్జున్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కు సంబంధించిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి తెలిపారు. కార్పొరేట్ కాలేజీలలో అప్లై చేసుకోవాలని, బాసర ఐఐఐటి నోటిఫికేషన్ రాగానే అప్లై చేసుకోవాలి అని, రెసిడెన్షియల్ అవసరమైన విద్యార్థులు ఆయా కాలేజీలలో అప్లై చేసుకొని తప్పకుండా ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేసుకోవాలని కౌన్సిలర్ అర్జున్ సూచించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పద్మా రెడ్డి మాట్లాడుతూ రాంపూర్ ఉన్నత పాఠశాల శత శాతం ఉత్తీర్ణత సాధించిందని, విద్యార్థులు తప్పకుండా ఇంటర్మీడియట్ విద్యను వారికి ఆసక్తి ఉన్న గ్రూపులలో చేరి పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు బాలలక్ష్మి, ఫరీదా, కిష్టా గౌడ్, బడేసాబ్, అశోక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు సమాచారం తెలపడంలో అధికారులు విఫలం

### సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు

**ప్రజాపక్షం/వాజేడు:** రాజీవ్ యువ వికాస్ లోన్ ఇంటర్వ్యూలో నిరుద్యోగులకు సమాచారం తెలపడంలో మండల అధికారులు విఫలమయ్యారని సోమవారం సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు అన్నారు. ఈ సందర్భంగా రఘుపతిరావు మాట్లాడుతూ మండలంలో వివిధ యూనిట్లకు దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుద్యోగులకు లోన్ మంజూరు కోసం నిర్వహించే ఇంటర్వ్యూకు కులాల వారిగా, బ్యాంకులవారీగా పిలిచే తేదీ, సమయం లబ్ధిదారులకు అందించడంలో మండల అభివృద్ధి అధికారి విఫలమయ్యారని అన్నారు. అధికారులు లబ్ధిదారులకు సమాచారం ఇచ్చేందుకు పత్రికా ప్రకటన ఇవ్వకుండా, లబ్ధిదారుల జాబితా బహిర్గతం చేయకుండా, ఎంపీడీవో, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయకుండా, గ్రామ పంచాయతీలో టామక వేయించకుండా, సమాచారం తెలపకుండా ఇంటర్వ్యూ ఏర్పాటు చేయడంలో ఏ బ్యాంకు వాళ్లు ఏ రోజు రావాలో తెలియని గందరగోళం కు గురయ్యారని, సాయంత్రం సమయంలో ఉన్నవాళ్లు కూడా ఉదయాన్నే వచ్చే పడిగపులు కాచారని, అధికారులు నిర్లక్ష్యం వలన నిరుద్యోగులు ఇబ్బందులు పడ్డారు అన్ని అన్నారు. ఆన్లైన్లో వచ్చిన ఇబ్బందులతో ఆఫ్లైన్లో దరఖాస్తు చేసుకున్న వాళ్ల పేర్లు లిస్టులో రాక చాలామంది ఇంటర్వ్యూలకు రాలేకపోయారని, సమాచారం పూర్తిస్థాయిలో లేక కొంతమంది రాలేదని ఇలా రాలేకపోయినా వాళ్లకు మరల ఇంటర్వ్యూలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## పరకాలలో ఆత్మీయ సమ్మేళనం

### మధుర స్మృతులను నెమరువేసుకున్న పూర్వ విద్యార్థులు



**ప్రజాపక్షం/శాయంపేట :** ఆత్మీయ పలకరింపులు.. ఆలింగనాలు..ఎన్నో జ్ఞాపకాలు.. చిన్నప్పటి మధుర స్మృతులను నె మరువేసుకున్నారు పూర్వ విద్యార్థులు. శాయంపేట మం డలం కొప్పుల గ్రామంలోని శ్రీ విద్యా నికేతన్ ప్రాథమిక పా ఠశాల, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఒకటో త రగతి నుంచి టెన్త్ వరకు చదువుకున్న వారంతా ఆదివారం హన్మకొండ జిల్లా పరకాలలోని లలితా కన్వెన్షన్ వేదికగా ఆ త్మీయ వేడుకలో కలుసుకున్నారు. 20...25 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న వారంతా ఉన్నత చదువులు, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార తదితర రంగాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా చిన్నప్పటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పో యింది. రెండు దశాబ్దాల క్రితం తమ జ్ఞాపకాలు, మధుర స్మృతులు, అనుభవాలనూ, అనుభూతులనూ కలబోసుకున్నా రు. చిలిపి పనులు, అప్పటి ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని, ఆనాటి ముచ్చట్లను గుర్తు చేసుకుంటూ మురిసిపోయారు. ఒకరికొకరు పరిచయం చేసుకుని, వారి క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. కాగా, కార్యక్రమానికి హాజరైన గురువులపై పూలు చల్లుతూ ఆప్యాయంగా ఆహ్వానం ప లికారు. నాడు తమకు చదువు చెప్పిన గురువులకు జ్ఞాపికలు అందజేసి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించా రు. నేడు వారు తమకు చెప్పిన విద్యాబుద్ధుల వల్లే తామంతా ప్రస్తుతం ఇలా ఒక్కో రంగంలో రాణిస్తున్నామని, మీ ఆశీర్వాదాలు, తమ తల్లిదండ్రుల ఆశీస్సుల ఉంటే మరింత రాణించి ఊరికి, మంచి పేరు తీసుకొస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తమపై విద్యార్థుల ప్రేమాభినాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. అంతేకాకుండా ఆఫీస్ అటెండర్ గా పనిచేసిన జహీర్ అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్యం కోసం ఆ కుటుంబానికి దాదాపు రూ.15వేల ఆర్థికసాయం చేసి ఆదుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొలిపాక సూర్యప్రకాశ్, తోకల సమ్మిరెడ్డి, ఆకుతోట రాజేందర్, వేములపల్లి రమ, ముప్పు స్వప్న తోపాటు పలువురు పూర్వ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవరుప్పుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల కమిటీ ఎన్నిక





**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలం లోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. దీనిలో మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా జి.శంకరయ్య, పిఎస్‌హెచ్ఎం కోల్కొండ, ప్రధాన కార్యదర్శిగా నల్ల లలిత ప్రధానోపాధ్యాయులు మాదాపురం, గౌరవాధ్యక్షులుగా ఎం పద్మా రాణి పెద్దమడూర్, ఉపాధ్యక్షులుగా సిహెచ్ రమాదేవి, ప్రధానోపాధ్యాయులు మాదాపురం, కోశాధికారిగా మరియాల మాధవి,. ప్రధానోపాధ్యాయులు చిన్న మడూరు, కార్యదర్శిగా వై.పద్మావతి ప్రధానోపాధ్యాయులు కామారెడ్డి గూడెం ఎన్నుకోబడినారు. దీనికి ఎన్నికల పరిశీలకులుగా జిల్లా నాయకత్వం సూచన మేరకు రాష్ట్ర కార్యదర్శి బుర్ర రమేష్ వ్యవహరించారు.

## ఘనంగా ముగిసిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్




**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని హిమ్మత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15 రోజుల యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన సమావేశానికి పాఠశాల గెజిట్ హెచ్ఎం మంగు జయప్రకాశ్ అధ్యక్షత వహంచగా ముఖ్య అతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ రాపర్తి రమ విచ్చేసి మాట్లాడుతూ 15రోజుల పాటు క్యాంప్ బాగా నిర్వహించాని, ప్రతి రోజు స్టిచ్చింగ్, కటింగ్, సంగీతం, క్యారెమ్స్, చెస్, పాటలు, డ్యాన్స్ వంటి వివిధ అంశాలలో తగిన శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంగీతం ఇన్‌స్ట్రక్టర్ శర్మిష్టదేవి, స్టిచ్చింగ్ ఇన్‌స్ట్రక్టర్ యారా మంజుల, శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన గండ్ర



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రానికి చెందిన అల్లెపు హరీష్ ఇటీవలే మృతి చెందగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు, భూపాల్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, గణపురం టౌన్ ప్రెసిడెంట్ ఓరుగంటి కృష్ణ గౌడ్, భూపాలపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పోశాల మహేష్ గౌడ్, సీనియర్ నాయకులు దూడపాక దుర్గయ్య, మాజీ వార్డ సభ్యులు గ్రంథం ఓధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.

## అదుపు తప్పిన కారు కరెంటు పోల్ ధ్వంసం

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో వరంగల్ రోడ్డులోని సుమంగళి ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతంలో ఆదివారం రాత్రి ఒక కారు అదుపుతప్పి 11కె వి కరెంటు పోల్ ను ఢీకొనడంతో కరెంటు పోల్ విరిగిపోయింది. మండల కేంద్రం లోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిచిపోయింది. ఈ ఘటనలో ఎవరు గాయపడ్డారొ, ఎవరైన మృతి చెందారో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంటుంది. ఇప్పటివరకు పోలీసులకు ఎవరు ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు. కారు ముందు భాగం పూర్తిగా ద్వాంసమైంది. కరెంటుపోల్ విరిగి కారుపై పడింది.

# జీలుగు విత్తనాలతో భూసారం పెరిగి అధిక దిగుబడి

## ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** వరిసాగు చేసే నెలలలో జీలుగు విత్తనాలు చల్లడం వల్ల భూమిలో సారం పెరిగి అధిక దిగుబడి వస్తుందని మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. చిన్నగూడూరు మండల కేంద్రంలో ఆగ్రోస్ సెంటర్‌లో రైతులకు జీలుగు విత్తనల పంపిణీ కార్యక్రమాన్ని నల్లు సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చి రొట్టను ప్రతి ఒక్క రైతు తన పొలంలో వరిసాగుకన్నా ముందు తప్పనిసరిగా వేసుకోవాలని సహజసిద్ధమైన నత్రజని స్థాపన జరిగి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలతో కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి భాస్కర్, మండల కాంగ్రెస్ అధ్యక్షలు మారబోయిన వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** నేటి నుంచి 30 తారీఖు వరకు సిపిఐ (ఎం) పార్టీ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను మండల కేంద్రం లోని ఏల నిలయంలో నిర్వహించనున్నట్లు సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారం రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణ తరగతుల కరపత్రమును విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, దేశ రాష్ట్ర ఎత్తుగడ రాజకీయాల పై, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ(ఎం) పార్టీ అని అన్నారు. ప్రజలు ప్రభుత్వాల అవలంబించే ధోరణి ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని రానున్న రోజులలో ఎన్డీఏ ప్రభుత్వంకు సరైన రీతిలో బుద్ధి చెప్తారని అన్నారు. నేటి నుంచి మండల కేంద్రంలో జరిగే పార్టీ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్, రాజకీయ విశ్లేషకులు పాల్గొంటారని అన్నారు. పార్టీ శ్రేణులు అనుబంధ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, నాయకులు చింత మైసయ్య, గోసంగి శంకరయ్య, శీను, సారయ్య, చంద్రమౌళి, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# 31న చలో వరంగల్‌ను విజయవంతం చేయాలి

## ఎం ఎస్‌పి జాతీయ నాయకులు మంద వెంకటేశ్వరరావు మాదిగ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని అందుకొని ఈనెల 31న వరంగల్ కు నగరానికి ఢిల్లీ నుండి వరంగల్‌కు వస్తున్న మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకాలని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల శ్రేణులు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్, ఎం ఎస్ పి జాతీయ నాయకులు మంద వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం భూపాలపల్లి మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా సీనియర్ నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా మంద వెంకటేశ్వరరావు మాదిగ హాజరై మాట్లాడారు. ఈనెల 31 న వరంగల్ రైల్వే స్టేషన్ కు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకొని మందకృష్ణ మాదిగ కు ఘన స్వాగతం అలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు బుల్లి బాబు మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, జిల్లా నాయకులు గాజుల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, ఎంఎస్‌పి ప్రధాన కార్యదర్శి కేసరపు నరేష్ మాదిగ, టౌన్ అధ్యక్షులు రేణికుంట్ల రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ, టౌన్ అధ్యక్షులు దోర్నాల భరత్ మాదిగ, జిల్లా నాయకులు మంద కిరణ్ మాదిగ, ఎంవైఎస్ పట్టణ అధ్యక్షులు అల్లూరి చందు మాదిగ, జిల్లా నాయకులు బోడికల శ్రీకాంత్ మాదిగ, కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ, మహాదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలి




**ప్రజాపక్షం/పాలకుర్తి:** పిల్లలందరినీ ప్రాథమిక పాఠశాల నుండి హైస్కూల్ వరకు అందర్ని బడిలో చేర్పించాలని టెంపుల్ కాలనీ హెచ్ఎం ఇమ్మడి అశోక్, యూపీఎస్ హెచ్ఎం చిదురాల శ్రీనివాస్‌లు పిలుపునిచ్చారు. ముందస్తు బడిబాట కార్యచరణలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో గ్రామంలోని బడి ఈడు పిల్లలు జీరో టు 14 సంవత్సరాల పిల్లలందరినీ ప్రాథమిక పాఠశాల నుండి హైస్కూల్ వరకు అందరినీ బడిలో చేర్పించాలని నిర్ణయించారు. ఇందులో అంగన్వాడి టీచర్స్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శోభారాణి, ఉపాధ్యాయులు పి సంపత్, అష్రఫ్ సుల్తానా, వెంకటయ్య, రమేష్, మొహిరున్నీసా బేగం, మధు, రామకృష్ణ, అశోక్, సమత, శ్రీనివాస్, విజయ్‌కుమార్, విజయేందర్, మంజుల, అంగన్వాడి టీచర్స్ నిర్మల, గీతారాణి, రాజేశ్వరి, యాకలక్ష్మి , సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల పాలిట శాపమైన కార్పొరేట్ విద్యావ్యవస్థ

## ధర్మ సమాజ్ నాయకులు బొంకూరి రాజు



**ప్రజాపక్షం/ ఎల్కతుర్తి:** కార్పొరేట్ విద్యావ్యవస్థ పేద విద్యార్థుల పాలిట శాపమైందని ధర్మ సమాజ్ నాయకులు బొంకూరి రాజు అన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం పేరిట పాలన సాగిస్తున్నామని పేరుకే చెప్తున్నారు కానీ పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందుగా వాటిపై దృష్టి సారించాలని అన్నారు. మన రాష్ట్రంలో అనేక గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయని, వర్షాకాలం వస్తే భవనాల స్లాబు పెచ్చులు ఊడిపోతాయని విద్యార్థులు భయాందోళన చెందుతున్నారని, టాయిలెట్స్ సౌకర్యాలు సరిగా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, ఇలాంటి అధ్వాన్న పరిస్థితి మూలంగా గ్రామీణ విద్యార్థులు ప్రతి ఏటా చదువుకు దూరమయ్యే వారి సంఖ్య పెరుగుతున్నదని, ప్రభుత్వం తక్షణమే పాఠశాల భవనాల పునరుద్ధరణ మౌలిక వసతుల కల్పన చేయాలని అన్నారు. భవిష్యత్ తరాలకు నైపుణ్యాలతో కూడిన మానవ వనరులను అందించే ప్రభుత్వ పాఠశాలలో సాంకేతిక విద్య, పూర్తిస్థాయి ఇంగ్లీష్ మీడియం, ఆధునిక టెక్నాలజీ అంది పుచ్చుకునే స్థాయిలో విద్యాబోధనను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయాలని, అప్పుడే ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అవుతుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో యాజమాన్యాలు అనేక రకాల ఫీజుల పేరిట ఎల్కేజీ స్థాయిలోనే వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారు ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో నోట్ బుక్స్, యూనిఫామ్స్, ఆఖరికి బూట్లు, సాక్షులు, మొదలగు వాటిని అన్నిటిని వారే అధిక ధరలకు విద్యార్థులకు విక్రయిస్తూ వ్యాపార కేంద్రాలుగా అవతారం ఎత్తుతున్నాయని, ఈ విధానాలపై ప్రభుత్వం సరైన పర్యవేక్షణ చేసి ఇలాంటి చర్యలు పాల్పడిన పాఠశాలను సరైన రీతిలో శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణపై దృష్టి సారించి, విద్యారంగంలో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఆధిపత్యాన్ని తగ్గించాలని అన్నారు. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు బలహీన వర్గాలకు అందేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి పేద విద్యార్థులకు శాపంగా మారుతుంది, అందుకు నిదర్శనమే బడ్జెట్లో సైతం విద్యకు నామమాత్రపు కేటాయింపులు చేయడం తెలంగాణ ప్రభుత్వం పేదల విద్యపై వివక్షపూరిత వైఖరి మార్చుకొని విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి పేదలకు న్యాయం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా కామన్ విద్యా విధానాన్ని అమలు చేయాలన్నారు. లేదంటే రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థ పై ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ధర్మ సమాజ్ పార్టీ ఉద్యమాలు చేయవలసిన పరిస్థితి వస్తుందని, ఈ విద్యా సంవత్సరం నుండి ఉన్నత ప్రమాణాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలలో విద్య అందే విధంగా కృషి చేయాలని బొంకూరి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం



**ప్రజాపక్షం/ హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్లు వై. వి. గణేష్, మేన శ్రీను స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్లు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు 113 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పంటల సాగుపై అవగాహన

**ప్రజాపక్షం/ఖానాపూర్:** వ్యవసాయశాఖ, వ్యవసాయ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు విషయ నిష్ణాత్తులైన శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ ఖానాపూర్ మండల సిబ్బంది, ఈ వానాకాలం 2025 పంటలకు సంబంధించిన అధునాతన, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, సలహాలు, సూచనలు అందించుట కొరకు 29 మే ఉదయం సరిగ్గా ఎనిమిది గంటలకు రైతు వేదిక ఖానాపూర్ 30 మే ఉదయం సరిగ్గా ఎనిమిది గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం రాగంపేట, 3 జూన్ ఉదయం సరిగ్గా ఎనిమిది గంటలకు, రైతు వేదిక, బుధరావుపేట, కావున రైతు సోదరులు అధిక సంఖ్యలో సకాలంలో విచ్చేసి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి భోగ శ్రీనివాస్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు భక్తుల ధన్యవాదాలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** కాళేశ్వరానికి ఉచిత బస్సు ఏర్పాటు చేసి పుష్కర స్నానాలాచరించి కాళేశ్వర ముక్తీశ్వర దర్శనానికి అవకాశం కల్పించిన రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు సూరారం గ్రామ ప్రజలు సోమవారం ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కరాల సందర్భంగా సూరారం గ్రామ ప్రజలకు ఉచిత బస్సును ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చల్ల రమేష్ రెడ్డి,సీనియర్ నాయకుడు మద్క ప్రతాప్ రెడ్డితులసి మహేష్ ,చల్ల చిన్నన్న,ముల్కల సాంబశివార ఎడ్డి, చల్ల మహేష్, రాజేశం,తిరుపతి రెడ్డి,రాజబాపు,గ్రామ సీనియర్ నాయకులు,యువజన నాయకులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు




**ప్రజాపక్షం/పాలకుర్తి:** తల్లిదండ్రుల నుంచి తప్పిపోయిన బాలుడిని గుర్తించి తిరిగి వారి తల్లిదండ్రులకు సోమవారం ఎస్ఐ లింగారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అప్పగించారు. బాలుడు చౌరస్తాలో తప్పిపోయి తిరుగుతుండడంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించి పోలీస్‌స్టేషన్లో అప్పగించారు. పోలీస్‌ల విచారణలో ఆ అబ్బాయి పేరు రూపేష్ తండ్రి పేరు ధావీడ్‌గా గుర్తించామని ఎస్ఐ లింగారెడ్డి తెలిపారు. బాలుడిది స్టేషన్‌ఘనపూర్ మండలం తానేదార్‌పెల్లిగా గుర్తించినట్లు తెలిపారు. వీరు తరచుగా పాలకుర్తిలోని చర్చికి వస్తూ ఉంటారని చర్చి వారిని పిలిపించి ఎంక్వయిరీ చేయగా వీరు పాలకుర్తిలోని చర్చికి వస్తున్న క్రమంలోనే తప్పిపోయాడని గుర్తించి చర్చి యొక్క నిర్వాహకురాలు అయిన అనంతోజు రజితని పిలిపించి వారికి అప్పగించి బాలుని తల్లిదండ్రులకు అప్పగించేలా చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జాతీయ క్షమాపణ దినం

ప్రజాపక్షం/నెక్కొండ:జాతీయ క్షమాపణ దినం మే 26న ఇది నిజం ఇలా ఒకరోజు ఉంటుందని కొందరికి మాత్రమే తెలుసు సహజంగా వివిధ సందర్భాల్లో గొడవలు పడి కోర్టుల్లో కేసులు సంవత్సరాలు తరబడి ఉండడంతో ఆ కేసులను రాజ్ పడడం కోసం జాతీయ లోక్ అదాలత్ అని ఒకటి ఉంటుంది అలాగే క్షమాపణ దినం అంటూ మే 26న జరుగుతున్నది. పొరపాట్లు జరగడం మానవ సహజం, నోరు జారడం నాలుక లక్షణం, అనుకోకుండానో, ఉద్దేశపూర్వకంగానో, మనం కొన్ని చిన్న చిన్న తప్పులు చేయడం జరుగుతుంది. మనం చేసిన ఒక చర్యవల్ల లేదా మనం మాట్లాడిన మాటల వల్ల మన మిత్రుల లేదా బంధువుల మనస్సు నొచ్చుకోవచ్చు, మానవ సంబంధాలు బలహీనపడవచ్చు. మన వల్ల జరిగిన పొరపాటుకు తక్షణమే క్షమాపణ తెలుపడంతో అపార్థాల మేఘాలు తొలగిపోయి, మళ్లీ పూర్వపు సంబంధాలు నెలకొంటాయి. క్షమాపణ చెప్పడం కూడా ఉత్తమ వ్యక్తిత్వంలో ఓ ప్రధాన కళ అవుతుంది. దీనినే క్షమాపణ తెలిపే కళ గా వర్ణిస్తారు. క్షమాపణ తెలుపడం అవమానకరం కాదు. అది ఆత్మ న్యూనతకు దారి తీయకూడదు. క్షమాపణ చెప్పడం వల్ల మానసిక గాయాలు మానిపోతాయి. నమ్మకాలు, విశ్వాసాలు పెరుగుతాయి. సంఘర్షణలు సమసిపోతాయి. మన ఆత్మవిశ్వాసాలు పెరుగుతాయి. పారదర్శకత చక్కబడుతుంది. జవాబుదారీతనం పెరుగుతుంది. అపార్థాలతో అభిప్రాయ భేదాలు మొలిచి వేర్వేరైన ఇరు పక్షాలను ఏకం చేసే ఉత్తమ సాధనం క్షమాపణ (సారీ) చెప్పడమే. నేటి వ్యక్తిత్వ వికాస పాఠాల్లో క్షమాపణ అడగడం, క్షమించే గుణాలను పెంచుకోవడం కూడా ఓ ప్రధాన కళ అని వర్ణించబడుతున్నది. ఆంగ్లంలో ccఐ ఆమ్ సారీ అనే మాటకు ఓ మహత్తర శక్తి ఉంటుంది. మనం కూడా అనుకోకుండా లేదా ఉద్దేశపూర్వకంగా మరొకరి మనసును నొప్పించి ఉండవచ్చని గమనించాలి. మాటల తూటాలకు మనసులను విరిచే మహత్తర శక్తి ఉంటుంది. ఒక్క మాట యుద్ధ వాతావరణాన్ని సృష్టించగలదు. దశాబ్దాలుగా ఒకటిగా ఉన్న వ్యక్తులను లేదా కుటుంబాలను ఓ అవాంఛనీయ మాట అడ్డుగోడలను కట్టగలదు. క్షమాపణ చెప్పడం వల్ల మనస్సు తేలికపడుతుంది. ఆరోగ్యం కుదుటపడుతుంది. మానసిక ఒత్తిడి తగ్గుతుంది. క్షమించడం వల్ల తిరిగి బలమైన మానవ సంబంధాలు పునరుద్ధరించబడతాయి. క్షమాపణ (సారీ) అనే మాట శక్తివంతం క్షమాపణ తెలుపడం తప్పు చేసినట్లు కాదని, చేసిన తప్పును సవరించు కునే ఓ అద్భుత అవకాశమని తెలుసుకోవాలి. క్షమించిన వారి కన్న క్షమాపణ కోరే వారికే ధైర్యం ఎక్కువగా ఉంటుందని గమనించాలి. క్షమాపణ చెప్పడం ఓ భావోద్వేగ సంఘర్షణ. క్షమాపణ చెప్పని యెడల జీవితాంతం తప్పు చేశామనే మానసిక క్షోభ మనల్ని వేధిస్తుంది. మనుషుల్ని, మన మనసుల్ని దూరం చేస్తుంది. ఒక్క క్షమాపణ (సారీ) అనే మాట సకల విభేదాలను తుడిచేసి మళ్లీ ఆనందాల అనుబంధాలను కలుపు తుంది. ఒకరిని అపార్థం చేసుకోవడం, అవమాన పర్చడం, అసంబద్ధంగా మాట్లాడడం, అగౌరవ పర్చడం, మన మాటపై నిలవకపోవడం, ఏక పక్ష తీర్పులు ఇవ్వడం లాంటివి మానవ సంబంధాలను విచ్ఛిన్నం చేస్తాయి. ఇలాంటి సందర్భాల్లో మన వల్ల పొరపాటు జరిగిందని గమనించి, ఆలస్యం చేయకుండా సారీ చెప్పడం వల్ల ఇరు పక్షాల మనసులు తేలిక పడతాయి. మానవ సంబంధాలు పూర్వపు స్థితికి వస్తాయి. క్షమాపణ చెప్పడానికి బదులుగా కుంటి సాకులు చెప్పడం మంచిది కాదు. అందుకే పొరపాటు జరిగినప్పుడు క్షమాపణ (సారీ) చెప్పడంతో సంబంధాల పునరుద్ధరణకు నాంది పలుకుదాంఈరోజును క్షమాపణ దినంగా మన వాళ్ళు పాటిస్తున్నారు. మనం పాటిద్దాం.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సంపత్ కుమార్



ప్రజాపక్షం/చిట్యాల:ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన డాక్టర్ మెరుగు సంపత్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల ఆర్ఎంపి, పిఎంపి ల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్, ప్రధాన కార్యదర్శి బాలరాజులు ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ మెరుగు సంపత్ కుమార్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల అధ్యక్ష కార్యదర్శులు కాసర్ల దేవేందర్, బూర రాజు, మండల ఉపాధ్యక్షుడు జెన్నం దుర్గేంద్ర చారి, జిల్లా ఉపాధ్యక్షుడు బొంపల్లి కిషన్, జిల్లా సహాయ కార్యదర్శి వేమునూరు సదానందం, ఈసీ మెంబర్ కోడూరు సుధాకర్, గొల్లపల్లి రవీందర్, పడిదల రాజు, రావుల రమేష్, శ్రీపతి అశోక్, కొలిపాక ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ప్రజాపక్షం/మంగపేట:మంగపేట మండలం బోర్ నర్సాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రావుల రమేష్ తల్లి రావుల సమ్మక్క ఇటీవలే మృతి చెందగా సోమవారం వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందా నాయక్, ములుగు జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, జిల్లా నాయకులు తాటి కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, బోర్ నర్సాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ వసంత రెడ్డి కర్రీ శ్యాంబాబు, గాదె శ్రీనివాస్ చారి, పూజారి శ్రీనివాస్, దంతానపల్లి నరేందర్, మూగల రమేష్, యర్రంశెట్టి రామకృష్ణ, అల్లే జనార్దన్, జగన్నాథం, దుర్గం ఏకాంతం, యూత్ నాయకులు సంకోజు, ప్రశాంత్, సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ, శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా వారియర్స్ మునిగల నరేష్ పూజారి సతీష్ పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఆలయంలో పూర్ణాహుతితో హోమాలు ముగింపు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో సరస్వతీ పుష్కరాల సందర్భంగా లోకకళ్యాణం కోసం 12 రోజుల పాటు వైభవంగా నిర్వహించిన హోమాలు పుష్కరాలకు చివరి సోమవారం కావడంతో పూర్ణాహుతితో ముగింపు పలికారు. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలోని యాగశాలలో వేదపండితుల ఆధ్వర్యంలో శాస్త్రకంగా నిత్య హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సందర్భంగా శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు లోక కళ్యాణార్థం హోమాది క్రతువులు నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమీషనర్ వెంకట్ రావు,ఆలయ ఈఓమహేష్,సిబ్బంది,పాల్గొన్నారు.

### విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో

## 40ఇండ్లలో గృహోపకరణాలు దగ్ధం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో 40 ఇండ్లలో గృహోపకరాలు దగ్ధమైన ఘటన మండలంలోని గంగాపురం గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గంగాపురం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రాత్రి 2:30 గంటల సమయంలో ఇంటిలో కాలినవాసన రాగా పరిశీలించగా ఇంట్లోని గృహోపకరణాలు దగ్ధమవుతున్నాయని, సుమారు 40 ఇండ్లలో ఇంట్లో ఫ్రిజ్, ఫ్యాన్లు వగైరా సామాన్లు కాలిపోతున్నట్లు తెలిపారు. అనంతరం గంగాపురం గ్రామస్థులు మాట్లాడుతూ సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ గత 15 రోజుల నుండి షార్ట్ సర్క్యూ అవడం వల్ల సుమారు 40 ఇండ్లలో గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయన్నారు. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా వారు పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలన్నారు. లేదంటే సబ్‌స్టేషన్ ఎదురుగా నేషనల్ హైవేపై ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లెల ప్రభాకర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, నర్సింహులు, సురేష్‌రెడ్డి, పోచయ్య, నర్సింహులు, బిక్షపతి, గాల్‌రెడ్డి, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి



ప్రజాపక్షం/ కమలాపూర్: పంట పొలాలలో సేంద్రియ ఎరువులను ఉపయోగించడం వల్ల రైతులు పంట దిగుబడి అధికంగా పొందవచ్చని బిసిఐ క్షేత్ర సిబ్బంది వంగ రఘు అన్నారు. మండలంలోని గూనిపర్తి గ్రామంలో డబ్ల్యూడబ్ల్యూఫ్ ఇండియా ఉత్తమ పత్తి యాజమాన్య పథకం బిసిఐ నవక్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో నవ క్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిసిఐ క్షేత్ర సిబ్బంది వంగ రఘు మాట్లాడుతూ.... ప్రీ సీజన్ లో భాగంగా ముందస్తుగా రైతులు పాటించవలసిన పద్ధతులపై చర్చించడం జరిగింది. రైతులు పంట అవశేషాలను నేలలో కలియదున్నడం లోతు దుక్కులు చేసుకోవాలని, చెరువు మట్టి పశువుల ఎరువును నేలలో వేసుకోవడం వల్ల సేంద్రియ కర్బనం పెరుగుతుంది. ప్రస్తుతం నవధాన్య సాగు చేసుకొని నేలలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందన్నారు. రైతులు మట్టి పరీక్షలు చేసుకొని భూసార పరీక్ష ఆధారితంగా ఎరువులను వేసుకోవాలి అలాగే బయోఫెర్టిలైజర్స్ రైతులు వినియోగించుకోవాలి, విత్తనాలు ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం బిసిఐ ఫీల్డ్ పెసిలిటెటర్ బి. రాజేందర్ మాట్లాడుతూ... పంట అవశేషాలు నేలలో కలియ దున్నడం వలన భూమిలో సేంద్రియ కర్బనం పెరుగుతుందని, నేలలో పోషకాలు స్థాయి పెరగడం వల్ల కొంత వరకు భూమిలో రసాయన ఎరువులను తగ్గించుకోవచ్చుని, రైతులు పెట్టుబడి తగ్గించుకోని దిగుబడి పెంచుకోవడంతో పాటు వాతావరణ మార్పులను అరికట్టవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసిఐ సిబ్బంది మోహన్, రమేష్, లత, మౌనిక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి : ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డిఆర్ఓ. విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణి లో వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై 101 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ సమస్యలపై 44, పిడి హౌసింగ్ 11దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబంధించిన 46 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డీటీఓ నీరజ, జిల్లా బి.సి.వెల్ఫేర్ అధికారి పుష్పలత, డిఇఓ జ్ఞానేశ్వర్ తదితర జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేల పరీక్షలు, పంట మార్పిడితో రైతులకు లాభాలు



ప్రజాపక్షం/ కమలాపూర్: భూసార పరీక్షలు చేసుకుని ప్రతి సంవత్సరం పంట మార్పిడి చేయడం వల్ల రైతులకు పంట దిగుబడి పెరుగుతుందని శాస్త్రవేత్తలు ఎం. హరిక అన్నారు. మండలంలోని కన్నూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎం. రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేతలు అనే కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు సమగ్ర వ్యవసాయ పద్ధతులను పాటించడం వలన పెట్టుబడి తగ్గి లాభాలు పొందవచ్చు అని తెలిపారు. భూసార పరీక్షలు చేయించుకోవడం వలన ఎరువులు వాడకాన్ని ఏ విధంగా ఉపయోగించాలో వ్యవసాయ అధికారుల సూచనల మేరకే పాటిస్తూ ఖర్చులు తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేంద్ర ప్రసాద్, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి రవిందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్ అనిల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి కె. సరిత గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి



ప్రజాపక్షం/కొడకండ్ల: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, కొడకండ్ల మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. గామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్, అనిల్‌రెడ్డి, జంపయ్య,సైదులు, ప్రవీణ్, గణేష్, అశోక్, సందీప్, రఘు, అన్వేష్, వెంకన్న, ఎల్లయ్య, వెంకటాచారి, దేవేందర్, సతీష్, ఇంద్రరెడ్డి, రమేష్, వంశీ, నరసింహ, శ్రీను, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి దోహదం

### జిల్లా కలెక్టర్ మనుచౌదరి



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజావాణి దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు దారుల నుండి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మనుచౌదరి దరఖాస్తుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరం న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి పలువురు ఆర్జీదారులు నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని అధికారులను సూచించారు. ప్రజావాణిపై నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత , హౌజింగ్, ఆసరా పింఛన్లు, ఇతర ఆర్జీలు 73 వచ్చినట్లు తెలిపారు. ఆర్జీదారులు తిరిగి ఆర్జీ పెట్టుకోకుండ వారికి తగిన న్యాయం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జైదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో మాదిరి పృథ్వి రాజ్

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి : పటాన్‌చెరు పట్టణంలోని ఆల్విన్ కాలనీలో నిర్వహించిన ఎస్ఆర్‌పి (నందన్ వైడ్ కాలనీ) ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకకు బీఆర్ఎస్ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతలకు ఆయన ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక ధృడత్వంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఇలాంటి కార్యక్రమాలు యువ ప్రతిభను వెలికితీయడానికి మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. అలాగే క్రీడా పరంగా నేను ఎప్పుడూ తోడుగా ఉంటాను అని హామి ఇచ్చారు.

## జీలుగలు పంపిణీ చేసిన ఆత్మ కమిటీ చైర్మెన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/ జిన్నారం : జిన్నారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయములో రైతులకు ఏ .ఓ రవీంద్రనాథ్ రెడ్డి తో కలిసి జీలుగలు ఆత్మ కమిటీ చైర్మెన్ కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి జిన్నారం మాజీ ఎంపిపి రవీందర్ రెడ్డి గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, వైస్ ఎం.పి.పీ గంగు రమేష్ , ఆత్మ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులకు పంట దిగుబడి ఎక్కువగా రావడానికి జీలుగలు రైతులకు మరింత దోహదపడతాయని మండల కేంద్రంలో వివిధ గ్రామాలో ఉండే రైతులందరూ ఈ జీలుగలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జీలుగా విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/పాపన్నపేట : సబ్సిడీ ద్వారా అందించే జీలుగా విత్తనాలను సద్వినియోగం చేసుకొని రైతులు లబ్దిపొందాలని కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా అన్నారు. సోమవారం సొసైటీ ఆధ్వర్యంలో సబ్సిడీ జీలుగా విత్తనాల విక్రయాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం 500 బ్యాగులు అందుబాటులో ఉన్నాయని రైతులకు ఇబ్బందులు లేకుండా మరిన్ని అందుబాటులో ఉంచేందుకు అవసరమైన కృషి చేస్తామని పేర్కొన్నారు. ఏవో నాగమాధురి, ఏఈవో అభిలాష్, తదితరులున్నారు.

# ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నేరేవేర్చకుంటే సర్కార్‌తో యుద్ధానికి సిద్ధం

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : కాంగ్రెస్ సర్కార్ ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నేరవేర్చకుంటే ..ప్రభుత్వానితో యుద్ధానికి సిద్ధమని శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్ అన్నారు. బడుగు,బలహీన వర్గాల్లో తన రచనలతో చైతన్యం తెచ్చిన మహోన్నత వ్యక్తి కొరివి స్వామి అన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి తన సర్వస్వాన్ని దారాపోసిన మహోన్నత వ్యక్తి పండుగ సాయన్న అని కొనియాడారు. సిద్దిపేటజిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో మాజీ మంత్రి హరీష్‌రావుతో కలసి కొరివి కృష్ణస్వామి, పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా బండ ప్రకాశ్ మా ట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడుస్తున్న పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందటం లేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖ విగ్రహాలను పెట్టుకొని గుర్తించుకుంటున్నామన్నారు. వారి ఆశయ సాధనకు అందరు ముందుకు వెళ్లాలన్నారు. కృష్ణస్వామి విగ్రహాలను హైదరాబాద్‌తో పాటు రాష్ట్రం నలుమూలల ఏర్పాటు చేస్తున్నామని, ఆయన చరిత్ర గొప్పదన్నారు. బలహీన వర్గాల కోసం ఆయన ఎన్నో గ్రంధాలు రచించారని, ఆనాటి నిజాం కాలంలోనే ఆయన గుర్తించబడ్డారన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తర్వాత మొదటి మేయర్ కృష్ణస్వామి అని గుర్తుచేశారు. పండుగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి పెద్దోని కొట్టు పేదలకు పెట్టాలని నినాదంతో ముందుకు సాగారన్నారు. ఆకాలంలో పండుగ సాయన్న అంటే హడల్ అని పేద ప్రజల శ్రేయస్సు కొరకు పనిచేసిన గొప్ప మహోన్నత వ్యక్తి అన్నారు. కెసిఆర్ సిఎంగాఉన్నప్పుడే కేవలం కిషన్ జాతరను అధికారికంగా ప్రకటించి నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. కెసిఆర్ హయాంలోనే సమగ్ర కుటుంబ సర్వేతో ముదిరాజ్‌లను గుర్తించినట్లు తెలిపారు. దీంతో మత్స్యకారులకు వాహనాలు, వలలు తదితర వాటిని పంపిణి చేసుకోవటం జరిగిందన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ పండుగ సాయన్న, కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహాలను పాలమాకులతో ఆవిష్కరించుకోవటం సంతోషకరమన్నారు. కానిస్టేబుల్ కిష్టయ్య తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణ త్యాగం చేసి చరిత్ర పుటల్లో నిలిచినట్లు తెలిపారు. కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహాన్ని అనేక చోట్ల ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఆయన కుటుంబాన్ని సైతం ప్రభుత్వం ఆదుకుందన్నారు. ప్రాజెక్టులు నిర్మించి చెరువుల్లో నీరు నింపి మత్స్యకారులక ఉపాధిని అందించిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. కెసిఆర్ హయాంలో ముదిరాజ్‌కు వెయ్యి కోట్లు ఖర్చు చేసి ఆర్థిక సాయం చేసి అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. ప్రతి ఏట 120 కోట్లు ఖర్చు చేసి ఉచితంగా చేపపిల్లలను రొయ్యలను, చెరువుల్లో వేసిన కాంగ్రెస్ సర్కార్ ఇంతవరకు చెరువుల్లో చేపపిల్లలను విడిచిపెట్టలేదన్నారు. దీన్ని బట్టి ప్రభుత్వం ముదిరాజ్‌ల పట్ల నిర్లక్ష్యంగా ఎంతందో అర్థమవుతుందన్నారు. రైతులకు విత్తనాలు అందించటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆందాల పోటీల మీద శ్రద్ధ రైతులు, మత్స్యకారులపై లేదని విమర్శించారు. గత వానకాలం రైతుబంధు లేదని, యాసంగిలో సగం మందికి సైతం ఇవ్వలేదన్నారు. హెచ్ఎం డబ్బు ఎస్‌లో 10 వేల కోట్లతో టెండర్లు పిలిచారని, జిహెచ్ఎంసిలో 7వేల కోట్లతో టెండర్లు పిలిచారన్నారు. ఫ్యూచర్ సిటిలో సిఎం రేవంత్‌రెడ్డి భూములను కొనుగోలు చేశారని, ఆపైన రోడ్డు వేసేందుకు 4వేల కోట్లు ఖర్చుచేస్తున్నారన్నారు. వీటన్నిటికి డబ్బులు ఎక్కడ నుండి వస్తున్నాయని ప్రశ్నించారు. ఇవన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే కాలంలో ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో విగ్రహ దాత ఆగం పాండు, నాయకులు బండ నరేష్, జడ్పి మాజీ వైస్ చైర్మెన్ సారయ్య, మాజీ ఎంపిపి దువ్వలమల్లయ్య, మాజీ సర్పంచ్‌లు రవీందర్ రెడ్డి, కుమార్, ధర్మ ముదిరాజ్ పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్లను సిద్ధం చేస్తున్న సర్కార్

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : భూకొలతల సమస్యలను తీర్చటానికి లైసెన్స్ సర్వేయర్లను సిద్ధం చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మనుచౌదరి వెల్లడించారు. సోమవారం కలెక్టర్ సిద్దిపేట డిగ్రీ కళాశాలను సందర్శించి లైసెన్స్ సర్వేయర్లను మొదటివిడుతలో ఎంపికైన వారికి ల్యాండ్ సర్వే రికార్డు శాఖ ద్వారా ఈరోజు నుండి జూలై 26 వరకు జరుగనున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా శిక్షణ పొందుతున్న వారిని నుద్దేశించి మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలు కోసం సర్వేయర్ల సేవలు అవసరం అధికంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద సర్వేయర్ల కొరత ఉన్నందున అర్హత ఉన్నవారిని ఎంపిక చేసి రెండు నెలల శిక్షణ ఇప్పించి లైసెన్స్ సర్వేయర్లుగా తీర్చిదిద్దటం జరుగుతుందన్నారు. దీంతో కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అధిక దరఖాస్తులు భూ సంబంధమైనవి వస్తున్నాయన్నారు. ప్రభుత్వం మీకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక ప్రశ్నలు అడిగి భూ కొలతల విధానాలను భూమి కొలతల విధానాలను ,భూమి కొలతల్లో వాడే పరికరాల్లో ఉపయోగం సంపూర్ణంగా తెలుసుకొని ఫీల్డు మీద ప్రాక్టికల్స్ చేసి నైపుణ్యత గల సర్వేయర్లుగా రెండు నెలల్లో సిద్ధం కావాలన్నారు. భూమి కొలతల ఆధారంగా రైతులకు తాత్కలిక భూదార్ కార్డు, పర్మినెంట్ భూదార్ కార్డులు కేటాయించటం జరుగుతుందన్నారు. సర్వేనెంబర్లుగా, సబ్ డివిజన్ , డివిజన్ల వారిగా భూ కొలతలు కొలవటంలో నైపుణ్యం సాధించాలని సూచించారు.

ఈసందర్భంగా శిక్షణ పొందుతున్న వారికి సర్వే కిట్‌లను కలెక్టర్ అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ హమీద్, ఆర్డీఓ సదానందం, ఎడి ల్యాండ్ సర్వే వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

## 15 మంది ఏ.ఎస్.ఐలకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పదోన్నతి



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి : సంగారెడ్డి జిల్లాకు చెందిన 15 మంది ఏ.ఎస్.ఐ లకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతులను మల్టీ జోన్ 11ఐజీ వి.సత్యనారాయణ కల్పించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఎస్ఐలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు. 1990 పోలీసు కానిస్టేబుల్ గా నియామకమై గడిచిన 35 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లా పోలీసు శాఖలో విశిష్ట సేవలందించిన ప్రస్తుత సంగారెడ్డి జిల్లాకు చెందిన 15 ఏ.ఎస్.ఐలకు ఎస్ఐలుగా పదొన్నతి కలిస్తూ మల్టీ జోన్11 ఐజి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలకు పైగా పోలీసు శాఖలో విధులు నిర్వహించి సుదీర్ఘ సర్వీస్ లో ఏలాంటి రిమార్క్ లేకుండా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు గా పదొన్నతి పొందడం జరిగిందని , పదొన్నతి పొందిన అధికారులు కె. గంగయ్య, కే సుధాకర్, శ్రీహరి సంజీవరెడ్డి, పాబుర్ రహిమాన్, ఎం .లక్ష్మి నారాయణ, దుర్గయ్య, జి నారాయణ, వై మల్లేశ్వర్ జి. బిక్షపతి లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఎస్ఐ ర్యాంక్ చిహ్నం ను ఆలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పదొన్నతి ద్వారా స్థాయిలో పాటు భాధ్యత మరింత పెరుగుతుందని పెరిగిన భాధ్యతను క్రమ శిక్షణతో నిర్వర్తిస్తూ ప్రజలలో పోలీసు శాఖ పట్ల ఉన్న నమ్మకాన్ని గౌరవాన్ని మరింతగా పెంచే విధంగా కృషి చేస్తూ సర్వీసులో మరిన్ని ఉత్తమ సేవలను అందించి రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ,మానసికంగా ,శారీరకంగా ధృడంగా ఉన్నప్పుడే ఏలాంటి విధులైన సమర్థవంతంగా నిర్వహించగలమని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపగలమన్నారు. మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి శారీరక శ్రమ, యోగా అవసరమని ఎస్పీ తెలిపారు.

## గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

ప్రజాపక్షం/పాపన్నపేట : రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని గోవధ నిషేధ చట్టాన్ని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాపన్నపేట తాసిల్దార్ సతీష్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కు బిజెపి, బీజేవైఎం ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి మాట్లాడుతూ గోవులను వధించడం చట్ట రీత్యా నేరం అని తెలిసిన కొందరు హిందువుల ఆరాధ్య దైవం గోమాతను, ఆరోగ్యంగా ఉన్న గోవులను కూడా వధిస్తున్నారని ఆరోపించారు. వీటిని అడ్డుకుంటున్న బిజెపి, బజరంగ్దళ్, బీజేవైఎం నాయకుల పైన ఇష్టానుసారం దాడులకు పాల్పడుతున్నారని, ఇకమీద ఇలాంటి చర్యలు పునరావృతం అయితే గోవులను అక్రమంగా తరలించినట్లయితే బిజెపి మరియు అనుబంధ సంస్థలు ఎక్కడికక్కడ గోవులను పట్టుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్ నరేష్, బీజేవైఎం జిల్లా లీగల్ సెల్ కో కన్వీనర్ సుంకరి సతీష్, మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి, సీనియర్ నాయకులు ఆకుల సుధాకర్ పాపన్నపేట మాజీ సర్పంచ్ ఇమ్మానియేల్ బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు కేరూరి జగదీష్, బీజేవైఎం మండల నాయకులు మనోహార్, రాకేష్, భరత్ గౌడ్, గోపాల్, రామతీర్థం, గోపాల్ శేరిపల్లి, భానుప్రసాద్ ఉన్నారు.

## గోహత్యలు, అక్రమ రవాణాను అరికట్టాలి

ప్రజాపక్షం/నిజాంపేట్ : గోహత్యలు, గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని బీజేవైఎం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో గల స్థానిక పోలీస్ స్టేషన్లో ఇంచార్జ్ ఎస్సై సృజనకు గో హత్యలు, గోవుల అక్రమ రవాణా చేసే వారిని కఠినంగా శిక్షించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోవులు దైవ స్వరూపమని అలాంటి గోవులను కొంతమంది హత్యలు చేస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆవును తల్లిలా భావించి గోమాత అని పిలుచుకునే సాంప్రదాయం భారతదేశంలో ఉందన్నారు.

# "ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలి"

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** విద్యార్థుల విద్యా పురోగతి, ప్రవర్తనా అభివృద్ధి మరియు విధ్యార్థుల పూర్తి శ్రేయస్సు గురించిన సమాచారాన్ని పంచుకోవడానికి కీలకమైన వేదిక పాఠశాలలోని విధ్యార్థుల తల్లిదండ్రుల సమావేశం అని ధూల్మిట్ట, రేబర్తీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఇర్రి రాజిరెడ్డి, బాకీ చంద్రభానులతో పాటుగా మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాద్యాయులు ఆర్. రేఖ అన్నారు. సోమవారం ఉమ్మడి మద్దూరు మండలంలోని రేబర్తీ పాఠశాలతో పాటుగా, ధూల్మిట్ట మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రతినెల నిర్వహిస్తున్న పేరెంట్ టీచర్స్ (పిటిఎం) సమావేశం ఉమ్మడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇర్రి రాజిరెడ్డి మాట్లాడుతూ... ఈ వేసవి సెలవులు పూర్తి కావస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు విధ్యార్థులను చదువు వైపుగా సంసిద్ధత



చేయాలని కోరారు. బడిని మధ్యలో వదిలిన పిల్లలు, ప్రవేట్‌లో విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రభ్యుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు ఇందుకు ఉపాధ్యాయుల పూర్తి సమకారం అందిస్తామని, తమతో పాటుగా ఇది విధ్యార్థుల తల్లిదండ్రుల సాకారంతోనే వందశాతం న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రవేట్, కార్పోరేట్ విధ్యాస్థంలను మించిన నాన్యమైన విధ్యను అందించడంలో ధూల్మిట్ట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులము ముందుంటామని వారు అన్నారు. 2025 విద్యా సంవత్సరంలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష ఫలితాల్లో చక్కని ప్రతిభను కనబరిచి జిల్లాకు ఆదర్శంగా నిలిచామని, రాబోవు విద్యా సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాల సాధనలో ప్రథమ స్థానంలో నిలుపుతామని ఉపాధ్యాయులు ధీమావ్యక్తం చేశారు. రాబోవు 2025 నుండి 2026వ విద్యా సంవత్సరంలో మరింత విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా తల్లిదండ్రుల సహకారం అందిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిపిసి చైర్మన్ నాచగోని పావనిలక్ష్మి కిష్టయ్య, పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కరెంట్‌షాక్‌తో గేదె మృతి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం కరెంట్‌షాక్‌తో గేదె మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మాసంగారి మల్లేశంకు చెందిన పాడిగేదె రోజులాగే మేతకు తీసుకురాగా ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరకు మేతకు వెళ్లిన గేదె ఒక్కసారిగా విధ్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందింది. గేదెను కాపాడబోయిన రామవ్వకు గాయాలై తృటిలో ప్రాణాపాయం తప్పింది. దాదాపు రూ. 80వేల ఆస్తినష్టం జరగిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు విలపించారు.

## నేటి ప్రజావాణికి 69 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** నేటి ప్రజావాణి కార్యక్రమానికి 69 వినతులు వచ్చాయి . ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధికారులను అదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు, చంద్రశేఖర్,మధురి, లతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఆర్జీ దారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబందిత శాఖ అదికారులను కలెక్టర్ ఆదేశించారు.

## పచ్చి రొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** జనుము, జీలుగు, విత్తనాలు విత్తుకొని 45 రోజుల తరువాత నేలలో కలియ దున్ను కోవడం వల్ల నేలలో నత్రజని స్థిరకరించుకొని సేంద్రీయ కర్బనం పంటలకు ఉపయోగపడుతుందని జహీరాబాద్ వ్యవసాయ డివిజన్ అధికారి బిక్షపతి డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్‌లు అన్నారు. సోమవారం జహీరాబాద్ డిసీఎంస్ కేంద్రంలో జనుము, విత్తనాల పంఫిణి కార్యక్రమం జరిగింది. 40 కిలోల విత్తనం రెండున్నర ఎకరాలకు సరిపోతుందని, రైతులు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. 40 కిలోల విత్తనం 5020 రూపాయలు కాగా కిలో 125.50 రూపాయలు సబ్సిడిపై కిలో 62.75. రూపాయలు ఉందన్నారు. రైతులు 40 కిలోల బస్తా 2510 చెల్లించి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, వ్యవసాయ శాఖ అధికారులు లావణ్య, హస్బుద్దీన్, విస్తరణ, అధికారులు ప్రదీప్, కుమార్ ,వీరందర్, రాజు మనోహర్, భూమేష్, స్రవంతి చరణ్, రైతులు పాల్గొన్నారు.

## రైతులను మోసగిస్తే పిడి యాక్టు ప్రకారం చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/గజ్వేల్ :** ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు రైతులను మోసగిస్తే చర్యలు తప్పవని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ హెచ్చరించారు. సోమవారం గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారుల బృందం తనిఖీ చేసింది. శ్రీ వెంకటేశ్వర రైతు సేవా కేంద్రం, శ్రీ సాయి ఫర్టిలైజర్స్, శివగంగా ఫర్టిలైజర్స్ తదితర ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల షాపులను గజ్వేల్ ఎఓ నాగరాజు తో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు, ఎరువుల, పురుగుల మందులు అమ్మె డీలర్లు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అలాగే లైసెన్స్ కల్గిన కంపనిల విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను మాత్రమే విక్రయించాలని సూచించారు. విత్తనాలు, ఎరువుల ధరల పట్టిక షాపుల మందర రైతులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. రైతులు కొనుగోలు చేసిన వెంటనే రశీదు తప్పని సరిగా ఇవ్వాలని చెప్పారు. రసీదులో రైతు సంతకాలు తప్పకుండా తీసుకోవాలని పేర్కొ



న్నారు. ముఖ్యంగా నకిలీ విత్తనాలు అమ్మినచో పిడి చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి శిక్షిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా అధిక ధరలకు విక్రయించినా, డిమాండ్ ఉన్న ఎరువులు, విత్తనాలు, పురుగుల, మందులను బ్లాక్ మార్కెట్కు తరలిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. స్టాకు రిజిష్టరు తప్పని సరిగా మెయింటైన్ చేయాలని, కాలం చెల్లిన విత్తనాలు అమ్మితే చట్టరీత్యా చర్యలు తప్పవని తెలిపారు. గడువు ముగిసిన మందులను విక్రయించవద్దని, స్టాకు రిజిష్టర్లో రోజు వారి అమ్మకపు, నిల్వలను నమోదు చేయాలని వివరించారు. కార్యక్రమంలో గజ్వేల్ ఎఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేటలో రైతులకు జిలుగులు పంపిణీ

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** జోగిపేట డివిజన్ వ్యవసాయ కార్యాలయంలో సోమవారం రోజు రైతులకు జిలుగులు పంఫిణి చేశారు. మండలంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులకు జిలుగులు విత్తనాలు 50 శాతం రాయితీతో రైతులకు అందించడం జరుగుతుందని వ్యవసాయక సంచాలకులు జి.రమాదేవి తెలియజేశారు. డివిజన్ పరిధిలో అందోల్, పుల్కల్, హత్నూర, వట్టిపల్లి , పరిధిలో వ్యవసాయ కార్యాలయంలో జిలుగులు నిలువ అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులకు ఎవరికైనా కావలసిన వారు ఆయా మండల వ్యవసాయ కేంద్రాలలో విత్తనాలు జిలుగులు నిల్వ ఎక్కువగా ఉందని తెలిపారు. ఒక వేళ సరిపోలేని పక్షంలో జిల్లా వ్యవసాయ అధికారులు వద్ద విత్తనాలు అందు



బాటులో ఉన్నాయన్నారు. కావలసిన రైతులు మీ మీ మండలాలలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని వాడడంలో రైతులకు పంట దిగుబడులు, పెరుగుతాయని ఈ సందర్బంగా ఆమె తెలియజేయడం జరిగింది. ఈ వ్యవసాయ అదికారులు, శ్రీహరి, లక్ష్మి కాంవ, ఆత్మ కమిటీ డైరెక్టర్లు చిట్యాల మధు, తుడుం, యాదయ్య, అశోక్, కలేదు ,రొయ్యల శ్రీను, హనుమంత్ పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప, కామరాతి కళ్యాణం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప కామరాతిల కల్యాణ మహోత్సవనికి సోమవారం రోజున గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నిజాంపేట మండలం కే.వెంకటాపూర్ గ్రామంలో గొల్ల కురుమల ఆధ్వర్యంలో ఏర్పాటు బీరప్ప పండుగలో భాగంగా బీఆర్



ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంటరెడ్డి తిరుపతిరెడ్డి బీరప్ప,కామరాతీల కళ్యాణం లో పాల్గొ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాడిపంటలు సుభిక్షంగా ఉండి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామి వారిని కోరుకోవడం జరిగిందన్నారు. బీరప్ప కళ్యాణంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఐక్యమత్యంతో పండగలు నిర్వహించడం వల్ల ప్రజల్లో భక్తి పరవశ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులుం కాస దయాకర్, గోపరి నరసింహులు, పల్లె జితేందర్ గౌడ్, మౌరం రాజు, చింతల స్వామి, రవిశెట్టి రవీందర్, ఎల్లారెడ్డి, సంఘస్వామి బాల్రెడ్డి, మహేష్, రమా గౌడ్, దుర్గయ్య, నాగరాజు, లక్ష్మీ నరసింహులు, మైసయ్య, ఎల్లం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ఎసిపి గా... నర్సిహులు బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ డివిజన్ నూతన ఏసిపిగా నర్సింలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ను కలసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. కమిషనర్ డాక్టర్ అనురాధ ఆయనను అభినందిస్తూ గజ్వేల్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా విజబుల్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలని వివరించారు.

## భరతనాట్యంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుమార్తె

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** ఉత్తరప్రదేశ్ లో గల వారణాసి పుణ్యక్షేత్రంలో జరిగిన కాశి విశ్వనాథ సంగీత నిత్య మహోత్సవంలో, భారత్ అకాడమీ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం కాశీ విశ్వనాథుని సంగీత నృత్యోత్సవం భరతనాట్య సంస్కృతిక కళావేదికపై నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, కుమార్తె రక్షిత పాల్గొని కళావేదికపై భరతనాట్యం చేస్తూ ప్రదర్శించారు.

## మండల సమైఖ్య పాలకవర్గం ఏర్పాటు

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ పట్టణంలోని మండల సమైఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సోమవారం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఐబి విభాగం జానకెనాడి సమక్షంలో నర్సాపూర్ మండల సమైక్య నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల సమైక్య అధ్యక్షురాలుగా సుమలత, కార్యదర్శిగా మౌనిక, కోశాధికారిగా డప్పు జ్యోతి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం గౌరీ శంకర్, సీసీలు దేవి సింగ్, ఆంజనేయులు, రవీందర్, భాగ్య, ప్రవీణ, సుమలత, అకౌంటెడ్ మల్లేశం, ఆపరేటర్ సురేష్ ఉన్నారు.

## పిల్లుట్లలో రూ. 60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశాల మేరకు, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవులరాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు నవీన్‌గుప్తా చొరవతో యువ నాయకులు బొమ్మిడాల శంకర్ ప్రోత్సాహంతో పిల్లుట్ల గ్రామానికి చెందిన గుర్రాల ప్రశాంత్ కు మంజూరు అయిన రూ. 60వేల సీఎంఆర్ ఎఫ్ చెక్కును సోమవారం గ్రామ కమిటి అధ్యక్షులు రాఘవరెడ్డి, యువ నాయకులు మురళీగౌడ్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సాలె ప్రభుశంకర్, గుల్లయ్యగారి రాములు, ముప్పిడి సత్తయ్య, సాలె దశరథ, కొత్తపల్లి నాగరాజు, పిల్లి వెంకటయ్య, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, బేస్త కిష్టయ్య, మధు, సతీశ్, బాసంపల్లి నర్సింలు, స్వామి, హనుమంతు తదితరులు ఉన్నారు.

# ముగిసిన పుష్కరాల ఘట్టం.మురిసిన త్రివేణి సంగమం

## పుష్కరాల ముగింపు రోజు పోటెత్తిన భక్తులు

## ఆకర్షణగా నిలిచిన నవరత్న మాలా హారతి

## ప్రశాంతంగా ముగియడంతో ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి గా ంచిన కాళేశ్వరం క్షేత్రంలో 12 రోజుల పాటు భక్తజన సందoగా కొనసాగిన సరస్వతీ పుష్కరాల ఘట్టం సోమవారం ముగిసింది. కాళేశ్వరం త్రివేణి సంగమంలో మే 15 నుండి 26 వరకు కొనసాగిన సరస్వతీ పుష్కరాలకు చివరి సోమవారం ముగింపు కావడంతో ఉదయం నుండే పుష్కర ఘాట్ తీరానికి భక్తుల తాకిడి భారీగా పెరిగి త్రివేణి సంగమ తీరం భక్తజన సంద్రంగా మారింది. సరస్వతీ పుష్కర ఘాట్ తీరానికి వెళ్ళే మార్గాలన్నీ భక్తుల తాకిడితో రద్దీగా మారాయి. 12 రోజుల పాటు సాగిన సరస్వతీ పుష్కరాలకు నిత్యం లక్షలాదిగా తరలివచ్చిన భక్తజనం సరస్వతీ నదీమాతల్లి ఒడిలో పుణ్య స్నానాలు ఆచరించి తన్మయత్వం చెందగా త్రివేణి సంగమ తీరం భక్తజనం రాకతో పులకించిపోయింది. కాళేశ్వర ఆలయంలో బారులు తీరిన భక్తులు క్యూలైన్లలో భక్తులు గంటల కొద్ది వేచి ఉండి స్వామి వారిని దర్శించుకోవడం ప్రత్యేకత ఏర్పడింది. సరస్వతీ పుష్కరాల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో భక్తుల ఏర్పాట్లు, ట్రాఫిక్ సమస్యలపై నిత్య పర్యవేక్షణలో భక్తులకు కొంత మేర సంతృప్తి కలిగించగా నిత్యం విఐపిల తాకిడి పెరిగి పోలీసుల ఆంక్షలు పట్ల భక్తులకు ఇబ్బందులు కలిగించాయి. క్షేత్రంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా 12 రోజుల పాటు సరస్వతీ పుష్కరాలు విజయవంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు.



### ప్రాధాన్యత సంతరించుకున్న నవరత్న హారతి

సరస్వతీ పుష్కరాల సందర్భంగా పుష్కర ఘాట్ వద్ద 12 రోజుల పాటు కాశీ పండితుల ఆధ్వర్యంలో నిత్యం రాత్రి వేళల్లో వైభవోపేతంగా కొనసాగిన నవరత్న మాలా హారతి కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కర ఘాట్ తీరం వద్ద మిరుమిట్లు గొలిపే ప్రకాశవంతమైన విద్యుత్ దీపాల వెలుగులో ఏర్పాటు చేసిన మహా హారతి ఆద్యాత్మిక ఘట్టం ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా భక్తులు హారతి కార్యక్రమానికి నిత్యం భారీ సంఖ్యలో హాజరైన భక్తులను నవరత్న మాలా హారతి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది

# ప్రతీ పౌరుడి అభివృద్దే దేశ అభివృద్ధి

## బిసి ఆజాదీ పెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**జనాభా ప్రాతిపదికన బిసిలకు వాటా అందించాలని ప్రతి పౌరుని అభివృద్దే దేశ అభివృద్ధి అని బిసి ఆజాదీ పేడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షడు జక్కని సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు వద్ద పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం గ్రామ ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ముందుగా బిసిమేల్కొలుపు యాత్ర నిర్వహిస్తున్న బిసి ఆజాదీ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్‌ను శాలువాతో సత్కరించి యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలు సరైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడిపోతున్నారని దేశ మూలవాసులైన మెజారిటీ ప్రజల లక్ష్యాలను ప్రక్కన పెట్టి ప్రభుత్వాలు కార్పోరేటీకరణకు,పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతున్నాయని అన్నారు.విద్య,ఉద్యోగ,వ్యాపార రంగాల్లో బిసిలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని తద్వారా బిసిలు అభివృద్ధి సాధించి దేశ అభివృద్ధి సాధ్యమౌతుందని అన్నారు.గత 78 సంవత్సరాలుగా బిసిల పోరాటాలను అనగదొక్కి బిసిల వాటాను విస్మరిస్తున్నారని అన్నారు.మేమెంతో మాకంత వాటాను సాధించినపుడే నిజమైన విముక్తిని సాధిస్తామని అన్నారు.బిసిఅభిల అవృధికి చేస్తున్న నిరంతర పోరాటంలో భాగంగా నేడు ఇక్కడికి వచ్చామని తెలంగాణ ఉద్యమాల పితామహుడు ఆచార్య కోండా లక్ష్మ ణ్ బాపూజీ స్ఫూర్తితో వారి గ్రామంలో ప్రారంభించిన ఉద్యమ యాత్రను గ్రామగ్రామానికి విస్తరింపజేసి బిసి జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా మండల బిసి నాయకులు మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్ స్ఫూర్తితో బీసీలంతా ఏకమై తమ డిమాండ్ల సాధనకు పోరాడి సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో బిసి ఆజాదీ ఫేడరేషన్ జిల్లా అధ్యక్షుడు క్యాతం మహేందర్,బీసీ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,కాళేశ్వరం దేవస్థాన మాజీ చైర్మెన్ పోత వెంకట స్వామి,నాయకులు విజయగిరి సమ్మయ్య,బిసి జేఏసీ మండల అధ్యక్షుడు సముద్రాల తిరుపతి,ఆన్కారి ప్రకాష్కారెంగుల బాబు రావు,నాగుల ధర్మయచ్య,జాడి గట్టయ్య,అడ్లూరి కిష్టయ్య,పోలోజు వెకటేశ్వరా చారి,సుంకె కృష్ణమూర్తి,తడకల రమేష్,కడార్ల శంకర్,కొక్కు శ్రీనివాస్,సంబరాతి పోచయ్య,బండ నిఖిల్,వడ్డేపల్లి మనోహరవ,గుమ్మూల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు ఘనస్వాగతం పలకాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతులమీదుగా అందుకుని ఈనెల 31న వరంగల్‌కు వస్తున్న మందకృష్ణ మాదిగకు ఘనస్వాగతం పలకడానికి ఎంఆర్‌పీఎస్, అనుబంధ సంఘాల శ్రేణులు, జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం వరంగల్ రైల్వే స్టేషన్‌కు తరలిరావాలని ఎంఆర్‌పీఎస్ ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక విజయ ఫంక్షన్‌హాల్ నందు ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ అనుబంధ విభాగాల జిల్లా స్థాయి సమావేశం ఎంఆర్‌పీఎస్ జిల్లా అద్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించగా వారు హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం మాదిగలకే కదు సబ్బండ వర్గాలకు గర్వకారణమన్నారు. రాష్ట్రపతి చేతులమీదుగా పద్మశ్రీ అవార్డు అందుకుని ఈనెల 31న వరంగల్ రైల్వేస్టేషన్‌కు విచ్చేస్తున్న సందర్భంగా భారీ ఘన స్వాగతం పలికేందుకు ర్యాలీని నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ మాదిగ, నాయకులు నర్సయ్య, సోమశేఖర్, కుమార్, రవీందర్, మహేష్, నగేష్, సోమరాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ హరికుమార్ డాక్టరేట్

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** వరంగల్‌లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్‌డబ్ల్యూ)లో మెకానికల్ ఇంజినీరింగ్ (యం ఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పనిచేస్తున్న హరి కుమార్ అందెంకు హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓ యూ) పరీక్షల నియంత్రణ అధికారి పీహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేసినారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో, కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎ. హరి కుమార్ డెవలప్మెంట్ ఆఫ్ అల్యూమినియం కాంపోజిట్ ఫోమ్ అభివృద్ధి: అనలిటికల్, న్యూమరికల్ అండ్ ఎక్సపెరిమెంటల్ క్యారెక్టరయిజేషన్ అనే సాంకేతిక అంశం పై థీసిస్ ను ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగానికి కి సమర్పించినారు. ఆయన హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని యం ఈ డి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ పి. రమేష్ బాబు పర్యవేక్షణలో తన పరిశోధన ను విజయ వంతంగా కొనసాగించారు అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.తన పరిశోధనలో అల్యూమినియం కాంపోజిట్ ఫోమ్‌ల తయారు చేయడానికి, వాటి యొక్క వివిధ ప్రాపర్టీస్ ను వర్గీకరించడానికి హరి కుమార్ పూర్తి క్రమబద్ధమైన సాంకేతికతను అభివృద్ధి చేశారు. ఇది ప్యాకేజింగ్, ఆటోమోటివ్, ఏరోస్పేస్ పరిశ్రమలో విస్తృత ఇంజనీరింగ్ అనువర్తనాలను కలిగి ఉన్నాయి ఆయన నిర్ధారించారు.ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మి కాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యంయల్ ఏ, కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి సంయుక్తంగా ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు మరింత వర్తించే వాస్తవ ప్రపంచ సమస్యలకి అవసరమైన పరిశోధనలు చేసినందుకు హరి కుమార్ నీ శుభాకాంక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొ. పి. రమేష్ రెడ్డి, యం ఈ విభాగపు హెడ్, ప్రొఫెసర్ శ్రీకాంత్ పబ్బ, సెంటర్ ఫర్ ఐస్క్వైర్ అర్ఈహెడ్ , మెకానికల్ ఇంజనీరింగ్ విభాగపు ప్రొఫెసర్ కె. రాజ నరేందర్ రెడ్డి, యం ఈ విభాగపు ప్రొఫెసర్. కె. శ్రీధర్, వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పి.ఆర్.ఓ, డా క్టర్ డి. ప్రభాకరా చారి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డి నీ పొందడం పట్ల హరి కుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.



# గొత్తికోయ గూడెంలో వైద్య శిబిరం

## - డాక్టర్ చీర్ల శ్రీకాంత్



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** అడవి ప్రాంతంలో నివసిస్తున్న గొత్తి కోయలు వర్షాకాలం లో తగు జాగ్రత్తలు పాటించాలని వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్ అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేంద్రం శివారు అడవి ప్రాంతంలో ఎనిమిది కిలోమీటర్లు దూరంలో గల తొర్రి చింతలపాడు, రోల్ బండ అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గొత్తి కోయ గూడెంలో సోమవారం స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చీర్ల శ్రీకాంత్ వైద్య సిబ్బందితో కలిసి వేరువేరుగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. గూడెంలో నివాసం ఉంటున్న వారందరిని పరీక్షించి అవసరమైన 62 మందికి పరీక్షలు చేసి మందులను అందజేశారు. గర్భిణీలు, చిన్న పిల్లలకు అవసరమైన టీకాలను వేశారు. అనంతరం డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వర్షాకాలంలో అడవి ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుందని వాటి ద్వారా మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. నవీన్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ మో తీలాల్, ఏఎన్ఎం లు అనురాధ స్వప్న, ఆశా కార్యకర్తలు సరోజన, మాధవి, సౌజన్య, ఇందిర, కవిత, సంపూర్ణ, శోభ, పాల్గొన్నారు.

# బీరన్న బోనమెత్తిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేసన్ 66వ డివిజన్ పరిధిలోని హసన్‌పర్తి బీరన్న ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరన్న కామరాతి కల్యాణ మహోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత గొల్ల కురుమ సోదరులు ఎమ్మెల్యే నాగరాజుకి గొల్ల గొంగడి కప్పి ఘన స్వాగతం పలికారు. అనంరతం గొల్ల కురుమ ఏర్పాటుచేసిన బోనాన్ని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎత్తుకున్నారు. అనంతరం హసన్‌పర్తిలోని రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. గొల్ల కురుమ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న వీరన్న కామారాతి బోనాల పండుగ పాల్గొని బోనమెత్తి ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందడం నాకు చాలా సంతోషంగా అనిపించింది. అలాగే గుడికి వచ్చే కచ్చ రోడ్డుకు రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయించి త్వరలోనే రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేస్తానని గొల్ల కురుమ సోదరులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ సభ్యులు నమిండ్ల శ్రీనివాస్, ఆత్మకూరు ఏఎంసీ వైస్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గొల్ల కురుమ సోదరులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కర భక్తుల సందడి

**ప్రజాపక్షం/గణపురం:**గత 12 రోజులుగా కొనసాగుతున్న కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో కోటగుళ్లను సందర్శిస్తున్నారు. సోమవారం పుష్కరాలకు చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతా నికి చెందిన భక్తులే కాకుండా ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల భక్తులు కూడా కోటగుళ్ళ ను సందర్శించారు. ఆలయాన్ని సందర్శించిన భక్తులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆలయ విశిష్టతను వివరించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.